# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 04.07.2025 | 24 క్యారెట్లు 1,00,750 | కిలో వెండి 1,20,000 | 26 °C | సంపుటి:3 | సంచిక:186

www.vishalabharati.com


# సారీ.. వచ్చేసారి..

## మంత్రి పదవులు ఆశించిన నేతలతో ఖర్గే



- మంత్రి పదవులు ఆశించిన నేతలతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- అన్ని సామాజిక వర్గాలు, జిల్లాలకు భవిష్యత్తులో సముచిత న్యాయం
- అనుభవం, అర్హతలకనుగుణంగా పదవులు సర్దుబాటు చేస్తాం
- ఎవరి వాదనలు వారివే.. అలిగి వెళ్లిపోయిన ప్రేంసాగర్‌రావు!
- దాదాపు 3 గంటల పాటు హోటల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి
- శంషాబాద్ విమానాశ్రయంలో ఖర్గేకు ముఖ్య నేతల స్వాగతం
- నేడు పలు సమావేశాలు, బహిరంగ సభలో పాల్గొననున్న ఏఐసీసీ చీఫ్

**హైదరాబాద్:** అర్హులైన నేతలు మంత్రి పదవులు ఆశించడంలో తప్పులేదని అయితే పార్టీ అంతర్గత పరిస్థితులు రాజకీయ, సామాజిక సమీకరణలను దృష్టిలో ఉంచుకుని సర్దుకుపోవాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలు, జిల్లాల వారీగా సముచిత న్యాయం చేసేందుకు పార్టీ కట్టుబడి ఉందని, భవిష్యత్తులో వారి వారి అనుభవం, అర్హతలకు అనుగుణంగా పదవులు సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం జరగనున్న పలు సమావేశాల్లో పాల్గొనేందుకు ఖర్గే గురువారం సాయంత్రం

మిగతా 2లో



# ఆసుపత్రిలో చేరిన కేసీఆర్

- మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు
- సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు
- కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు
- జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు సీజనల్ జర్వం ఆయన్ని ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తోంది
- జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరయ్యారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా, వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు సీజనల్ జర్వం ఆయన్ని ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తోంది. అయితే గురువారం నాడు ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసానికి కుటుంబసభ్యులతో కలిసి కేసీఆర్ చేరుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో చేరారు. అదీకాక.. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ విచారణ అనంతరం కేసీఆర్.. నేరుగా తన ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌కు వెళ్లారు. ఆ తర్వాత ఇవాళ తన ఫామ్ హౌస్ నుంచి నేరుగా నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు. అయితే అక్కడ కేసీఆర్‌కు డాక్టర్లు పలు వైద్య పరీక్షలు

మిగతా 2లో

# జూబ్లీహిల్స్ బైపోల్ బరిలో

# నందమూరి వారసురాలు..?



- తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు
- తెలంగాణలో టీడీపీ తిరిగి బలం పెంచుకోవటం కోసం ప్రణాళికలు
- కూటమి తెలంగాణలోనూ విస్తరించాలనే ఆలోచన
- స్థానిక బీజేపీ నేతల నుంచి భిన్నాభి ప్రాయాలు వ్యక్తం
- గ్రేటర్ ఎన్నికల వేళ కూటమి జత కట్టే అవకాశం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. తెలంగాణలో టీడీపీ తిరిగి బలం పెంచుకోవటం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఏపీలో కొనసాగుతున్న మూడు పార్టీల కూటమి తెలంగాణలోనూ విస్తరించాలనే ఆలోచన ఉంది. అయితే, స్థానిక బీజేపీ నేతల నుంచి భిన్నాభి ప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రేటర్ ఎన్నికల వేళ కూటమి జత కట్టే అవకాశం ఉంది. కాగా, త్వరలో జరిగే జూబ్లీహిల్స్ బై పోల్ లో పోటీ ద్వారా గ్రేటర్ ఎన్నికలు.. భవిష్యత్ రాజకీయాలకు రూట్ క్లియర్ చేసుకొనేలా టీడీపీ సిద్ధం అవుతోంది. అభ్యర్థిపైన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. టీడీపీ బరిలోకి దిగితే ఎవరికి కలిసి వస్తుంది. ఎవరికి నష్టం చేస్తుంది.

**కీలక పరిణామాలు...**

తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ద్వారా రాజకీయం మొదలు పెట్టాలని టీడీపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సర్వేలు చేయిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీ హిల్స్ బైపోల్ పైన ప్రధాన పార్టీలు చర్చలు.. లెక్కలు మొదలు పెట్టాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అక్టోబర్ నెలాఖరులో జరిగే అవకాశం ఉంది. దీనికి సంబంధించి సెప్టెంబర్ లో షెడ్యూల్ విడుదల అవుతుందని అంచనా. కంటో న్మెంట్ సీటు తరహాలోనే జూబ్లీహిల్స్ స్థానం దక్కించుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇప్పటికే ఈ స్థానంలో పరిస్థితుల అధ్యయనం.. నిర్ణయాల

మిగతా 2లో





# పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ

- హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ప్రారంభించిన సీఎం
- మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది
- డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్
- రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను

మిగతా 2లో

# కొండ దంపతులు కోరి కోరి కష్టాలను కొని తెచ్చుకున్నారా..?

- సొంత పార్టీ నేతల మీద అనవసరమైన వ్యాఖ్యలు చేసి దుమారం
- అనవసరమైన విషయాలను ప్రస్తావించి ఇప్పుడు ప్రత్యర్థి పార్టీలకు కూడా టార్గెట్
- కొండా మురళి గత ఎన్నికల ఖర్చు వ్యాఖ్యలు
- సురేఖ శాసనసభ్యత్వం రద్దు చెయ్యాలని ఫిర్యాదు
- ఫిర్యాదు చేసిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కొండ సురేఖ దంపతులు కోరి కోరి కష్టాల ను కొని తెచ్చుకున్నారా? సొంత పార్టీ నేతల మీద అనవసరమైన వ్యాఖ్యలు చేసి దుమారం రేపిన కొండ సురేఖ దంపతులు, అనవసరమైన విషయాలను ప్రస్తావించి ఇప్పుడు ప్రత్యర్థి పార్టీలకు కూడా టార్గెట్ అయ్యారా? తాము ఎవరికీ భయపడము అంటూనే కొద్దికొద్దిగా భయం గుప్పిట్లో చిక్కుకుంటున్నారా? అంటే అవునని చెప్పక తప్పదు.

**కొండా మురళి గత ఎన్నికల ఖర్చు వ్యాఖ్యలు...**

ఓవైపు క్రమశిక్షణ కమిటీ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి గడువు దగ్గర పడుతున్న తరుణంలో మరోవైపు ఎన్నికల సంఘానికి కొండా సురేఖ శాసనసభ

మిగతా 2లో



# నన్ను డమ్మీ అన్నవాళ్లకు డాడీ అవుతా..!

- తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు
- రాష్ట్ర అధ్యక్ష పదవి అనేది కిరీటం కాదని అన్నారు
- అదొక బాధ్యత అని వెల్లడించారు
- రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల మీద దృష్టి సారించాము
- రాజాసింగ్ అంశాన్ని జాతీయ అధినాయకత్వమే చూసుకుంటుంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అధ్యక్ష పదవి అనేది కిరీటం కాదని.. అదొక బాధ్యత అంటూ పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల మీద దృష్టి సారించామని.. వీలైనన్నీ ఎక్కువ స్థానాలను కైవసం చేసుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. రాజాసింగ్ అంశాన్ని జాతీయ అధినాయకత్వమే చూసుకుంటుందని రాంచందర్ రావు తెలిపారు. తాను డమ్మీ

మిగతా 2లో



# తెలంగాణ ద్రోహి రాహుల్.. విభజన హామీలపై ప్రశ్నించలేదు

- బనకచర్ల ప్రాజెక్టుపై నిలదీయలేదు
- 'బయ్యారం ఉక్కు' పట్టింపులేదు
- ప్రతిపక్ష నేతగా ఏడాదిలోనే ఫెయిల్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్:** 'లోక్‌సభ ప్రతిపక్ష నేతగా ఏడాది పూర్తి చేసుకున్న రాహుల్‌గాంధీ సాధించినదేమీ లేదు. దేశ ప్రజలను ఉద్ధరించినదేమీ లేదు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. 2014 ఏపీ పునర్విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలని ఏనాడూ కేంద్రాన్ని నిలదీయకుండా, తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొట్టే బనకచర్లపై మౌనం వహిస్తూ ప్రధాని మోదీతో చేతులు కలిపి తెలంగాణకు తీరని ద్రోహం చేస్తున్నారని గురువారం ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు. పార్లమెంట్‌లో ఏ ఒక్కరోజూ కాళేశ్వరం లేదా ప్రాణహిత చేవేళ్లకు జాతీయ హోదా ఇవ్వాలని, బ య్యారం ఉక్కు ఫ్యాక్టరీ మంజూరు చేయాలని అడగలేదని గుర్తుచేశారు. 2015లో మోదీ ప్రభుత్వం విభజన చట్టంలో పెట్టిన ఐటీఐఆర్‌ను రద్దుచేసినా ప్రశ్నించలేదని చెప్పారు. వరంగల్ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయంలో రాహుల్ వ్యవహరించిన తీరును తెలంగాణ ప్రజలు ఏనాడు మరిచిపోరని పేర్కొన్నారు. ఎంత పెరిగినా గొర్రె తోక బెత్తెడే అన్న చందంగా ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల తరుపున పోరాడటంలో రాహుల్ విఫలయ్యారని విమర్శించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
4.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# నన్ను డమ్మీ అన్నవాళ్లకు డాడీ అవుతా..!



మొదటి పేజి తరువాయి

లీడర్‌నా.. కాదా? అనేది త్వరలో చూపిస్తానని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తనను డమ్మీ అన్నవాళ్లకు డాడీ అవుతా అంటూ ఆయన హెచ్చరించారు. మొత్తం తెలంగాణలో తన కంటే ఫైర్ బ్రాండ్ ఎవరూ లేరని స్ట్రాంగ్ కామెంట్స్ చేశారు. తన పొలిటికల్ లైఫ్‌లో ఇప్పటివరకు 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చానని.. లాఠీ దెబ్బలు తిన్నానని.. మావోయిస్టులతో పోరాటం చేశానని ఆయన గుర్తు చేశారు. అందరినీ కలుపుకుపోవాలనే ఉద్దేశంతో కూల్‌గా ఉంటున్నానని.. తన ఉగ్రరూపం చూస్తే తట్టుకోలేరని ఘాటుగా వ్యాఖ్యానించారు. చొక్కా గుండీలు విప్పి అడ్డగోలుగా బూతులు మాట్లాడితే మాస్ లీడర్ కాదని.. సిద్ధాంతాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లగలిగిన వారే అసలైన నాయకులని అన్నారు. ఆ నమ్మకం, సంకల్పం తనకు ఉందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర బీజేపీ పార్టీలో ఎలాంటి విభేధాలు లేవని.. అందరం కలిసికట్టుగానే పని చేస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ ట్విట్టర్ పార్టీ అని.. దానితో ఎవరికీ ఉపయోగం లేదని విమర్శించారు. తమ పోటీ ఎప్పుడూ కాంగ్రెస్‌తోనే ఉంటుందని రాంచందర్ రావు పేర్కొన్నారు.

## ఆసుపత్రిలో చేరిన కేసీఆర్



మొదటి పేజి తరువాయి

నిర్వహించారు. కానీ మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందని.. అందుకు ఆసుపత్రిలో చేరాలంటూ సూచించారు. దీంతో సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో కేసీఆర్ చేరారు. కేసీఆర్ వెంట ఆయన కుటుంబసభ్యులు ఉన్నారు. మరికాసేపట్లో కేసీఆర్ ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్‌ను వైద్యులు విడుదల చేసే అవకాశముందని తెలుస్తోంది. మరోవైపు కేసీఆర్ ఆసుపత్రిలో చేరడంతో.. సోమాజిగూడకు భారీఎత్తున బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు చేరుకుంటున్నారు. కాగా, యశోద ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు.



# సారీ.. వచ్చేసారి..

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌కు వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పార్టీ నేత హర్కర వేణుగోపాలరావు తదితరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. నేరుగా తాను బస చేసే తాజ్ కృష్ణా హొటల్‌కు చేరుకున్న ఖర్గే అక్కడ..ఇటీవలి కేబినెట్ విస్తరణ సందర్భంగా మంత్రి పదవులు ఆశించిన నేతలతో ముఖాముఖిగా సమావేశమయ్యారు.

**మేం అర్హులం.. మాకు అవకాశం ఇవ్వాల్సిందే**

ఏఐసీసీ చీఫ్‌తో భేటీ అయ్యేందుకు రావాలని గురువారం మధ్యాహ్నం కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు పార్టీ సమాచారం ఇచ్చింది. ఈ మేరకు సుదర్శన్‌రెడ్డి, ప్రేంసాగర్ రావు, బాలునాయక్, రామ్మోహన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి సాయంత్రం హొటల్‌కు చేరుకుని ఖర్గేతో సమావేశమయ్యారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆది శ్రీనివాస్‌కు కూడా సమాచారం ఇచ్చినప్పటికీ నియోజకవర్గాల్లో ముందే నిర్ణయించిన సమావేశాల్లో పాల్గొనాల్సి ఉన్నందున వారు రాలేకపోయారు. కాగా ఈ భేటీలో ఎమ్మెల్యేలు.. తమకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వాలో, తాము ఎలా అర్హులమో వివరించారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, పార్టీ పట్ల విధేయతతో ఉంటున్నామని, తమకు ఉన్న అనుభవాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని మంత్రివర్గంలో తప్పనిసరిగా అవకాశం కల్పించాల్సిందేనని కోరారు. నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వలేదని, ఆ రెండు జిల్లాలకు కూడా తప్పకుండా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**కష్టపడండి ..గెలిచి రండి**

అందరి వాదనలను సావధానంగా విన్న ఖర్గే..ఎమ్మెల్యేల వినతులను పార్టీ తప్పకుండా పరిశీలిస్తుందని, భవిష్యత్తులో సముచిత ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిసింది. పార్టీ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అర్హులైన వారికి కూడా కొన్ని పదవులు ఇవ్వలేకపోయామని భవిష్యత్తులో తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వీలును బట్టి పార్టీలో ప్రాధాన్యమిస్తామని, సీనియారిటీని తప్పకుండా గౌరవిస్తామని, సామాజిక న్యాయానికి కట్టుబడి ముందుకు వెళ్తామని తెలిపారు. పార్టీ రెండోసారి కూడా అధికారంలోకి వస్తుందని అప్పుడు మరిన్ని అవకాశాలు వస్తాయని చెప్పినట్లు సమాచారం. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని, మెజార్టీ స్థానాల్లో గెలవాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్నిటినీ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

**సీఎంను కలిసిన ఎమ్మెల్యేలు**

ఎమ్మెల్యేలతో ఖర్గే సమావేశం కొనసాగుతున్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హొటల్లోనే ఉన్నారు. సాయంత్రం 6:30 గంటలకు అక్కడికి వచ్చిన ఆయన.. 9 గంటల తర్వాత కూడా అక్కడే వేచి ఉన్నారు. ఖర్గేతో భేటీ అయిన ఎమ్మెల్యేలు ఆ తర్వాత సీఎంను కూడా కలిశారు. తమకు మంత్రి పదవులు ఎందుకు ఇవ్వాలో, ఖర్గేకి ఏం చెప్పామో వివరించారు. 9 దాటిన తర్వాత హొటల్ నుంచి రేవంత్ తన క్యాంపు కార్యాలయానికి వెళ్లిపోయారు. మీనాక్షి నటరాజన్, మహేశ్‌గౌడ్ కూడా హొటల్లో కొంతసేపు ఉండి ఆ తర్వాత శుక్రవారం నాటి సమావేశాలు, సభ ఏర్పాట్లను సమీక్షించేందుకు వెళ్లారు. కాగా సీఎంను కలిసేందుకు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ హొటల్‌కు రాగా భద్రతా సిబ్బంది అనుమతించలేదు. తాను పార్టీ కోసం చేసిన కృషిని, పార్టీ పట్ల విధేయతను వివరించినప్పటికీ మంత్రి పదవిపై సరైన భరోసా లభించకపోవడంతో అలిగిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు హొటల్ నుంచి విసురుగా వెళ్లిపోయినట్లు తెలిసింది. ఆయనకు చీఫ్ విప్ పదవి ఇస్తామని చెప్పినట్లు సమాచారం. కాగా ప్రేంసాగర్ రావును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సముదాయించే ప్రయత్నం చేశారు. అనంతరం బయట మీడియాతో మాట్లాడిన ప్రేంసాగర్ రావు.. తాను అలిగాననడంలో ఎలాంటి వాస్తవం లేదని, పార్టీ అధ్యక్షుడికి తన మనసులో మాట చెప్పి వెళ్లిపోయానని చెప్పారు.

**కొండా మురళి దంపతుల వివరణ**

వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ దంపతులు కూడా ఖర్గేను కలిశారు. జిల్లాకు చెందిన పార్టీ నేతలతో విభేదాలపై వివరణ ఇచ్చినట్టు తెలిసింది. అందరినీ కలుపుకొని వెళ్లాలని, సమన్వయంతో పనిచేయాలని, భవిష్యత్తులో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఖర్గే చెప్పినట్లు తెలిసింది. వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ అల్దాస్ జానయ్య, రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళిలు కూడా ఖర్గేతో కాసేపు సమావేశం అయ్యారు. ఉమ్మడి జిల్లాలన్నింటికీ మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరినట్లు మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. 'పార్టీలో సీనియర్లం ఉన్నాం..మంత్రి పదవి ఇవ్వాలని కోరా..' అని సుదర్శన్‌రెడ్డి చెప్పారు.

# జూబ్లీహిల్స్ బైపోల్ బరిలో నందమూరి వారసురాలు..?

మొదటి పేజి తరువాయి

కోసం పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు, వివేక్ తో సీఎం రేవంత్ ఒక కమిటీ ఏర్పాటు చేసారు. 2009 లో ఏర్పాటు అయిన ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ మూడు సార్లు గెలిచారు.

**గతంలో గెలిచిన టీడీపీ...**

2014 లో టీడీపీ నుంచి గెలవగా, ఆ తరువాత బీఆర్ఎస్ లోకి వెళ్లారు. 2018,2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు. ఖైరతాబాద్ నుంచి విడిపోయి 2009 లో జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఏర్పాటు అయింది. 2009 లో పి విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక, ఇప్పుడు బైపోల్ లో కాంగ్రెస్ నుంచి అజారుద్దీన్, పీజేఆర్ కుమార్తె విజయా రెడ్డి, నవీన్ యాదవ్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఇక్కడ ముస్లిం మైనార్టీ ఓటింగ్ కీలకం. కాంగ్రెస్ - ఎంఐఎం మధ్య పోటీ పైన అంగీకారం కుదిరితే మొత్తం లెక్కే మారిపోవటం ఖాయంగా కనిపిస్తోంది. అయితే, మాగంటి గోపీనాథ్ కుటుంబం నుంచే తమ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలపాలని బీఆర్ఎస్ భావిస్తోంది. సాధ్యం కాకుంటే మాజీ ఎమ్మెల్యే విష్ణుకు సీటు కేటాయించే ఛాన్స్ ఉంది. ఈ సారి అనూహ్యంగా టీడీపీ సైతం ఈ నియోజకవర్గంలో పోటీకి సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది.

**మారుతున్న లెక్కలు...**





టీడీపీ నేతల లెక్కలు భిన్నంగా ఉన్నాయి. నియోజకవర్గంలో సామాజిక సమీకరణాలు.. ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భావిస్తున్నారు. ఏపీలో సక్సెస్ అయిన ఎన్డీఏను తెలంగాణలోనూ విస్తరించాలనే ప్రతిపాదన ఉంది. త్వర లో గ్రేటర్ ఎన్నికలు జరగనున్నాయి. దీనికి ముందు జరుగుతున్న ఈ ఎన్నికతోనే పొత్తు ప్రారంభించాలనే ఆలోచన జరుగుతోంది. దీంతో, జూబ్లీహిల్స్ బైపోల్ లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిని బరిలో నిలపాలని భావిస్తున్నారు. అందులో భాగంగా టీడీపీ నుంచి నందమూరి సుహాసిని పేరు పరిశీలనలో ఉందని పార్టీలో ప్రచారం సాగుతోంది. టీడీపీలో సుహాసిని క్రియాశీలకంగా ఉన్నారు. నందమూరి వారసురాలిగా సీటు ఇస్తే కలిసి వస్తుందని అంచనా వేస్తున్నారు. బీజేపీ నుంచి ఒక పారిశ్రామిక వేత్తను పోటీలో దింపాలని భావిస్తోంది. ప్రస్తుతం చర్చల స్థాయిలో ఉన్న ఈ ప్రతిపాదనల పైన మూడు పార్టీల అధినాయకత్వం చర్చించి.. తుది నిర్ణయం తీసుకోనుంది. టీడీపీ పోటీపై అధికారికంగా నిర్ణయం తీసుకుంటే.. గ్రేటర్ కేంద్రంగా తెలంగాణలో కొత్త రాజకీయం మొదలు కానుంది.

# పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ




మొదటి పేజి తరువాయి

ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హొటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హొటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్థాస్ జానయ్య సైతం ఖార్గేతో భేటీ కానున్నారు. జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

# నాది కేసీఆర్ స్థాయి..



**హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడితేనే తాను స్పందిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధిపై గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. నదీ జలాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయానికి కాంగ్రెస్ పార్టీదే బాధ్యతని, దీనిపై చర్చకు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని ఇటీవల మాజీ మంత్రి హరీశ్‌రావు విసిరిన సవాల్‌పై మంత్రి స్పందించారు. 'చర్చకు పెట్టాలంటే చాలా ఉన్నాయి.. నేను ఎప్పుడూ హరీశ్‌రావుకు రియాక్ట్ కాను. అప్పుడప్పుడు మా సీఎం మాట్లాడుతారు. హరీశ్‌రావు, కేటీఆర్ గురించి నేను మాట్లాడను. కేసీఆర్ మాట్లాడితే మాత్రం మాట్లాడుతా' అని మంత్రి పేర్కొన్నారు. కేసీఆర్ మాదిరిగానే, తాను పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాయని, తనదేం నామినేటెడ్ పదవి కాదంటూ వ్యాఖ్యానించారు. 'కేసీఆర్ ఉద్యమ కారుడు, పలుమార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపితే వాటిని సరిదిద్దుకుంటాం.. సూచనలు ఇస్తే స్వీకరిస్తాం' అని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి మేలు చేస్తుందని గతంలో చేసిన వ్యాఖ్యలపై స్పందించాలని విలేకరులు కోరగా, సమాధానం దాటవేశారు. నదీ జలాల అంశంపై ఇప్పటికే అనేకసార్లు అసెంబ్లీలో చర్చించినట్టు, ప్రతిపక్ష నాయకుడు వస్తే మళ్లీ చర్చించేందుకు సిద్ధమని చెప్పారు. హరీశ్‌రావు కనీసం డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా వస్తే అసెంబ్లీని ఏర్పాటు చేయించి చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఊళ్లలో పేదలు సన్నబియ్యం తింటూ ఎంతో గర్వంగా ఫీలవుతున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లపై స్పందిస్తూ 'కూలి నాలి చేసేవాళ్లకు రూ. 5లక్ష ల ఇల్లంటే మామూలు విషయం కాదు.. రూ. 5లక్షలు కాదుకదా.. రూ.ఐదు వేలు చూస్తారా వాళ్లు..'అని పేర్కొన్నారు.

# కొండ దంపతులు కోరి కోరి కష్టాలను కొని తెచ్చుకున్నారా..?

మొదటి పేజి తరువాయి

సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ ఫిర్యాదు చేయడం కొండా సురేఖ దంపతులకు తలనొప్పిగా మారింది. కొండ మురళి ఇటీవల వరంగల్లో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ తమకు 500ఎకరాల భూమి ఉందని అందులో 16ఎకరాల భూమిని అమ్మి గత అసెంబ్లీ ఎన్నికలలో 70కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు.

**సురేఖ శాసనసభ్యత్వం రద్దు చెయ్యాలని ఫిర్యాదు...**

తమకు ఎవరి డబ్బులు అవసరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి చేసిన వ్యాఖ్యల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇక ఈ వీడియోల ఆధారంగా హైదరాబాద్లోని ఎన్నికల సంఘం కార్యాలయంలో బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. 2023 ఎన్నికలలో తప్పుడు అఫిడవిట్ సమర్పించిన వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మంత్రి కొండా సురేఖ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఫిర్యాదు చేశారు.

**ఫిర్యాదు చేసిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు...**



తెలంగాణరాష్ట్ర ఎన్నికల ఉప ప్రధాన అధికారి హరి సింగ్ కు బిజెపినేత, వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు విజ్ఞప్తి చేశారు. కొండ మురళి చేసిన వ్యాఖ్యలపైన విచారణ జరిపించాలని ఆయన కోరారు. తక్షణం ఈ వ్యవహారంపైన చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఒకపక్క కొండ మురళి చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన క్రమంలో లాక్కోలేక పీక్కోలేక సతమతమవుతున్నారు.

**దగ్గర పడుతున్న క్రమశిక్షణ కమిటీ డెడ్ లైన్...**

ఇక ఇదే క్రమంలో ఐదో తారీకుతో క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన డెడ్లైన్ కూడా ముగియనున్న నేపథ్యంలో క్రమశిక్షణ కమిటీకి ఏం సమాధానం ఇవ్వాలి అన్న దానిపైన కూడా తర్జనభర్జన పడుతున్నారు. క్రమశిక్షణ కమిటీకి సమాధానం ఇవ్వకపోతే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. సమాధానం ఇస్తే, అది ఏ విధంగా ఇవ్వాలి అనేది ఆలోచిస్తున్న పరిస్థితి ఉంది.

**తలనొప్పులు ఫేస్ చేస్తున్న కొండా దంపతులు...**

ఏది ఏమైనా రాజకీయాలలో కీలక పదవిలో ఉన్నప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే వచ్చే తలనొప్పులను ఫేస్ చేయాల్సిన బాధ్యత కూడా వారిపైనే ఉంటుంది. ప్రస్తుతం మంత్రి కొండా సురేఖ దంపతులు అటువంటి పరిస్థితులను ఫేస్ చేస్తున్నారు. అయితే ఈ వ్యవహారంలో భవిష్యత్తు పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
4.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# ఘనంగా ఉద్యోగ విరమణ సభ

**మేడిపల్లి, విశాలభారతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ ఏ బయోసైన్స్ ఉపాధ్యాయులుగా సేవలందించిన, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత మారోజు కృష్ణయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా కన్వెన్షన్ నందు ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని కృష్ణయ్య కు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. మారోజు కృష్ణయ్య నిరంతర సేవలు, విద్యార్థుల ప్రగతికి చేసిన కృషి అందరి ప్రశంసలను పొందింది. విద్యా రంగంలో ఆయన చేసిన సేవలు మరింత మంది ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలవాలని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు స్వయంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలోచనాత్మక సంభాషణలు, కృతజ్ఞత గీతాలు సమర్పిస్తూ తమ అనుబంధాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు జావీద్ ఖాన్, ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, పీఆర్టీయు రాష్ట్రనాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నికైన ఎన్. రామ చంద్ర రావుని రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గురువారం డివిజన్ పరిధిలోని ముఖ్య పార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్, నర్సిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మన్మో హన్ రెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# సుందరీకరణతో చెరువులకు పూర్వ వైభవం

## కార్పొరేటర్ రాగం నాగేంద యాదవ్

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**

చెరువులు మురుగు నీటితో కలుషితం కాకుండా పరిరక్షిస్తామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి చెరువు,చాకలి చెరువులను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ..గోపిచెరువు,చాకలి చెరువులో ప్రత్యేక డైవర్షన్ ఛానళ్లను ఏర్పాటు చేసి మురుగునీరు చేరకుండా చూస్తామని, సంబంధిత అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. చెరువులను సుందరీకరించి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ నళిని, ఏఈ శశాంక్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, రవీందర్ గౌడ్,గోపాల్ యాదవ్,మల్లారెడ్డి, రాజ్ కుమార్, శ్రీకాంత్, గఫర్, వెంకట చారీ, శివయ్య, సత్యనారాయణ, నర్సింహా, కృష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

# ఏసీపీని కలిసిన బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు

**సికింద్రాబాద్, విశాలభారతి:**

చిలకలగూడ ఏసిపి శశాంక్ రెడ్డిని గురువారం పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బౌద్ధ నగర్ డివిజన్ బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాక సాయి ఆధ్వర్యంలో కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.




# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లపై కేసు



**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని వాగు నుండి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అనుమతుల పేరుతో ఉదయం 10:00గంటల నుండి 3:00గంటల వరకు రవాణా చేయాల్సిన ట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 8:00గంటలకే వాగు లోకి దిగి ఇసుక రవాణా చేస్తున్న ఆరు ట్రాక్టర్ల పై తహసీల్దార్ ఆడేపు ఆండాలు సమక్షంలో కేసు నమోదు చేసిన ఎస్సై సృజన్ కుమార్.మండలంలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

## బట్ట సంచులు వాడండి పర్యావరణాన్ని కాపాడండి

## మున్సిపల్ కమిషనర్ వెంకటరామి రెడ్డి

**చౌటుప్పల్, విశాలభారతి:**




పట్టణ కేంద్రంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ పురపాలక సంఘం కార్యాలయం ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులతో పాటుట్రినిటీ స్కూల్ విద్యార్థుల భాగస్వామ్యంతో ర్యాలీ నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా చౌటుప్పల్ కమిషనర్ మాట్లాడుతూప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి.అంటే ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేయాలని అన్నారు. అందరూ బట్ట సంచులు వాడాలి. పర్యావరణాన్ని రక్షించాలి.ప్లాస్టిక్ ను వాడకూడదు. ప్రాణాలను తీయ కూడదు అని తెలిపారు. భావి భారత పౌరులైన మీరు ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని మీ తల్లిదండ్రులకు మీ బంధువులకు మీరు చెప్పాలి. మీరు చెప్తే వారు వింటారని ప్రతి ఒక్కరికి చెప్పాలని పిల్లలకి సూచన చేయడం జరిగింది. నిత్యజీవితంలో మానవుడు తనకు తెలియకుండానే సుమారు ఎనిమిది కేజీల ప్లాస్టిక్కు వివిధ రూపాల్లో తినడం జరుగుతుంది.తద్వారా మన శరీరంలో జన్యుపరమైన మార్పులు జరిగి ఊహించని జబ్బులు క్యాన్సర్లు వస్తున్నాయి.మానవుడు సంతోషంగా ఉండాలంటే,ఆరోగ్యమైన జీవితం కొనసాగించాలి అంటే ప్లాస్టిక్ నివారించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ టి.రఘుపతి, మున్సిపల్ సిబ్బంది ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్,టీఎంసీ కవిత, పారిశుద్ధ్య కార్మికులు,ట్రినిటీ స్కూల్ కృష్ణారావు మంజుల మరియు టీచర్స్ పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్లో అరుదైన శస్త్ర చికిత్స




## యువతి మాతృత్వాన్ని నిలిపిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్య బృందం

**శేరిలింగంపల్లి-విశాల భారతి:**

పెద్ద గర్భాశయ ఫైబ్రాయిడ్ కారణంగా బాధపడుతున్న యువతి మాతృత్వాన్ని నిలిపి ఆమె ప్రాణాలను కాపాడారు మెడికవర్ హాస్పిటల్ వైద్యులు.అత్యున్నత వైద్య నైపుణ్యం అంకితభావంతో కూడిన సంరక్షణతో, మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ మరోసారి తన వైద్య శ్రేష్ఠతను నిరూపించుకుంది. నందిత (35)అనే యువతి, పెద్ద గర్భాశయ ఫైబ్రాయిడ్ కారణంగా, పలు ప్రముఖ ఆసుపత్రులు ఆమెకు గర్భాశయం తొలగించమని సూచించాయి.అయినప్పటికీ, మెడికవర్ హాస్పిటల్ నైపుణ్య వైద్య శస్త్ర చికిత్సా బృందం, కన్సల్టెంట్ రోబోటిక్ లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ పృథ్వీ పెరుమ్ నేతృత్వంలో, డాక్టర్ అజయ్ వరుణ్ రెడ్డి సర్జికల్ ఆంకాలజీ,డాక్టర్ శిల్ప అనస్థీషియా మయోమెక్టమీని చేశారు.శస్త్రచికిత్స సమయంలో రక్తస్రావాన్ని తగ్గించేందుకు,తాత్కాలిక గర్భాశయ ధమని అడ్డుకునే అధునాతన సాంకేతికతను ఉపయోగించి నందిత ప్రాణాపాయంతో పాటు ఆమె మాతృత్వన్ని కూడా కాపాడి పునర్జీవం పోశారు.

# సిపిఐ 7వ మహాసభను జయప్రదం చేయండి



## బచ్చగొని గాలయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

**చౌటుప్పల్, విశాలభారతి:**

ఈ నెల 13వ తేదీన చౌటుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించే సిపిఐ చౌటుప్పల్ మండల 7వ మహాసభకు పార్టీ కార్యకర్తలు,నాయకులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు.ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో మహాసభ కరపత్రాల ఆవిష్కరించి తదనంతరం ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ పార్టీ అని,అనేక ప్రజాపోరాటాలు త్యాగాలు చేసిన సిపిఐ పార్టీ ఎన్నో ఒడిదుకులను ఎదుర్కొని నిలబడ్డ పార్టీ సిపిఐ అన్నారు.ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు పార్టీలకు అతీతంగా పనిచేయాలని, అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులను మంజూరు చేయాలని అన్నారు. చౌటుప్పల్ మండలం లో ఉన్న ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాపోరాటాలు నిర్వహిస్తమన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్పిఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్,మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,పిల్లి శంకర్,ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, టంగుటూరు రాములు,రొండి నరసింహ,బద్దుల సుధాకర్,బోయ మంకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రావెల్ ఫుడ్ ఏ రూ. 1,045-1,100

**న్యూఢిల్లీ:** క్విక్ సర్వీస్ రెస్టారెంట్ల(క్యూఎస్ఆర్)తోపాటు విమానాశ్రయాల్లో లాంజ్ బిజినెస్ నిర్వహించే ట్రావెల్ ఫుడ్ సర్వీసెస్ పబ్లిక్ ఇష్యూకి రూ. 1,045%-%1,100 ధరల శ్రేణి ప్రకటించింది. ఇష్యూ ఈ నెల 7న ప్రారంభమై 9న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు ఈ నెల 4న షేర్లను కేటాయించనుంది. ఇష్యూలో భాగంగా కంపెనీ ప్రమోటర్ కపూర్ ఫ్యామిలీ ట్రస్ట్ రూ. 2,000 కోట్ల విలువైన ఈక్విటీని విక్రయానికి ఉంచనుంది.తద్వారా ఐపీవో నిధులు మొత్తం ప్రమోటర్లకు అందనున్నాయి. ప్రమోటర్ సంస్థ కే హాస్పిటాలిటీ బ్రాండుతో ట్రావెల్ ఫుడ్ సర్వీసెస్‌సహా విదేశాలలోనూ పలు ఆతిథ్య సేవలు, ఫుడ్ సర్వీసుల బిజినెస్‌లను నిర్వహిస్తోంది. ఈ ముంబై కంపెనీ తొలుత 2009లో తొలి ట్రావెల్ క్యూఎస్ఆర్‌ను ప్రవేశపెట్టింది. కపూర్ ఫ్యామిలీ ట్రస్ట్‌తోపాటు ఎస్ఎస్‌పీ గ్రూప్ పీఎల్‌సీ కంపెనీని ప్రమోట్ చేశాయి. కంపెనీ ప్రధానంగా ఎంపిక చేసిన ఆహారం, పానీయాల(ఎఫ్అండ్‌బీ)ను ప్రయాణికుల అవసరాలకు తగినట్లుగా విమానాశ్రయాలు, కొన్ని జాతీయ రహదారి ప్రాంతాలలో సమకూర్చుతోంది. దేశీయంగా 14 విమానాశ్రయాలలో సర్వీసులు అందిస్తోంది.

## మైక్రోసాఫ్ట్‌లో మరిన్ని ఉద్యోగాలు కట్..

**రెడ్‌మండ్ (అమెరికా):** టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగాల కోతల పర్వం కొనసాగుతోంది. తాజాగా మరిన్ని వేల మంది ఉద్యోగులను తీసివేసేందుకు కంపెనీ ఉపక్రమించింది. ఇందులో భాగంగా ఉద్వాసనకు గురయ్యే ఉద్యోగులకు లేఆఫ్ నోటీసులను పంపించే ప్రక్రియ ప్రారంభించింది. ఎంత మందిని తీసివేస్తున్నదీ కంపెనీ నిర్దిష్టంగా వెల్లడించనప్పటికీ, దాదాపు 9000 మందికి నోటీసులు అందినట్లు ప్రచారం జరుగుతోంది. ఉద్వాసనల తర్వాత గతేడాదితో పోలిస్తే సిబ్బంది సంఖ్య సుమారు 4 శాతం తగ్గుతుందని అంచనా.

## ఐపీవోకు స్టీమ్‌హౌస్ ఇండియా

ఇండ్రస్టియల్ స్టీమ్ అండ్ గ్యాస్ సరఫరా కంపెనీ స్టీమ్‌హౌస్ ఇండియా పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. ఇందుకు అనుగుణంగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి గోప్యతా విధానంలో ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం ఐపీవో ద్వారా కంపెనీ రూ. 500-700 కోట్ల సమీకరణకు ప్రణాళికలు వేసింది. మెయిన్‌బోర్డులో లిస్టింగ్‌పై కన్నేసిన కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సైతం ప్రాథమిక పత్రాలను దాఖలు చేసినట్లు వెల్లడించింది. 2014లో ఏర్పాటైన సంజూ గ్రూప్ కంపెనీ సూరత్ ప్రధాన కార్యాలయంగా కార్యకలాపాలు విస్తరించింది. 167 క్లయింట్లకు సర్వీసులు అందిస్తోంది.పిరానా, దహేజ్ సెజ్‌సహా.. వపీ, అంకలేశ్వర్, నందెశారీ, పనోలీ ఫేజ్2, 3లలో విస్తరణ చేపట్టింది. ఈ బాటలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, యూపీ, హర్యానా, రాజస్తాన్‌లలోనూ కార్యకలాపాల విస్తరణపై దృష్టి పెట్టింది. 2023-24లో రూ. 292 కోట్ల ఆదాయం, రూ. 26 కోట్ల నికర లాభం ఆర్జించింది. ఇటీవల రహస్య పద్ధతిలో ఫైలింగ్‌కు పలు కంపెనీలు ఆసక్తి చూపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టాటా క్యాపిటల్, ఫిజిక్స్‌వాలా, ఇమేజిన్ మార్కెటింగ్(బోట్)తోపాటు.. షాడోఫ్యాక్స్ టెక్నాలజీస్, గాజా ఆల్టర్నేటివ్ ఏఎంసీ, షిప్‌రాకెట్ ఇదే బాటలో సాగాయి. 2024 చివర్లో స్విగ్గీ, విశాల్ మెగామార్ట్ ఇదే విధంగా స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యాయి.

## టీవీఎస్ ఐక్యూబ్ కొత్త వేరియంట్.. ధర ఎంతంటే..

టీవీఎస్ మోటార్ తన ఫ్లాగ్‌షిప్ ఎలక్ట్రిక్ స్కూటర్ ఐక్యూబ్ కొత్త వేరియంట్‌ను లాంచ్ చేసింది. ఎక్స్-షోరూం ధర రూ.1.03 లక్షలుగా ప్రకటించింది. ఇందులో అమర్చిన 3.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ వల్ల సింగిల్ ఛార్జింగ్‌తో 123 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుందని కంపెనీ వెల్లడించింది. హిల్ హోల్డ్ అసిస్ట్ ఫీచర్, బ్యాక్‌రెస్ట్ ఈ స్కూటర్ ప్రత్యేకతలు.'ఇప్పటికే ఆరు లక్షలకు పైగా ఐక్యూబ్ యూనిట్లు విక్రయించాం. డ్యూయల్ టోన్ కలర్స్‌తో రోజు వారీ అనువైన ప్రయాణాలకు అనుగుణంగా తాజా ఐక్యూబ్‌ను తీర్చిదిద్దాం. కొత్త వేరియంట్ విడుదల ద్వారా విద్యుత్ వాహన విభాగాన్ని బలోపేతం చేయాలనుకుంటున్నాం' అని టీవీఎస్ కంపెనీ తెలిపింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
4.07.2025
హైదరాబాద్
epaper.vishalabharati.com
www.vishalabharati.com
4
vishalabharathi Telugu Daily



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నికైన ఎన్. రామ చంద్ర రావుని రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గురువారం డివిజన్ పరిధిలోని ముఖ్య పార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు ఆడికె జనార్ధన్, నర్సిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్లోని సాయిబాబా కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు నేడు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీ లో పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో పూర్తి స్థాయి లో సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో వర్ష కాలం లో రోడ్లన్నీ బురదగా మారి కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున వీలైనంత త్వరగా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని కార్పొరేటర్ ని విజ్ఞప్తి చేయడంతో, వారు స్పందించి సంబంధిత అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని వారు కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బి. రవి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మల్లేష్, మహేందర్, శ్రీనివాస్, రవీందర్,రాము, పందరయ్య, ప్రసాద్, తిరుపతి, భూషం, నిత్యానంద చారి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ నూతన అధ్యక్షుడిని కలిసిన బిజెవైఎం నేతలు

**సికింద్రాబాద్, విశాల భారతి:**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఎన్.రామచందర్ రావును బీజేవైఎం నాయకులు మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే శాలువతో సన్మానించి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం బీజేపీ బోలపేతానికై తమ వంతు కృషి చేస్తామని, తమ శయశక్తులా కృషి చేస్తూ బీజేపీ పార్టీని రాబోయే ఎన్నికల్లో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంపరి ఉపేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి పవన్ కి ఘన నివాళి

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండల కేంద్రంలో మరణం చెందిన భువనగిరి పరమేష్ కుమారుడు భువనగిరి పవన్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరుప్పుల మండల కేంద్రంలోపవన్ ఇంటిని సందర్శించి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన నాయకులు కుటుంబాన్ని పరామర్శించి ఆత్మీయంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కాసారపు ధర్మారెడ్డి విజయ డైరీ చైర్మన్, జనగామ జిల్లా పులిగిల్ల వెంకన్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డి రాజుల రమేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇంచార్జ్, ఉప్పుల ఉప్పలయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డి రాజుల రమేష్, భువనగిరి యాకయ్య, నడిదే చలమారెడ్డి రాసాల మల్లయ్య, రెడ్డి రాజుల ఎల్లప్ప జక్కుల గంగరాజు, పులిగిల్ల ఎల్లయ్య రేగటి సోమన్న, తోటకూరి సందీప్ ఆకుల సంతోష్ గ్రామ యువజన అధ్యక్షులు నాతి పూర్ణచందర్, కావటి రమేష్, శివరాత్రి స్వామి మరియు ఇతర గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సిఆర్టి సమస్యలపై మంత్రి లక్ష్మణ్ పరిష్కారానికి హామీ

**హైదరాబాద్, విశాలభారతి:**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్‌లో గిరిజన సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో సిఆర్టి ఉపాధ్యాయుల సమస్యలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. సిఆర్టి రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సోమేశ్వర్ నాయకత్వంలో ఎదుర్కొంటున్న జీతాలలో అపనమాలు, పదోన్నతుల లోపాలు, ఉద్యోగ భద్రతపై స్పష్టత ఇవ్వాలని వినతిపత్రం సమర్పించారు. న్యాయ సలహాదారు రామ్మోహన్ "ఒకే విధంగా పని చేస్తూ నిబంధనలు లేకపోవడం అన్యాయం" అని పేర్కొన్నారు. గౌరవ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందిస్తూ "మీ సమస్యలు అర్థమయ్యాయి. పరిష్కారానికి చర్యలు మొదలెడతాం" అని హామీ ఇచ్చారు. సిఆర్టి ల కృషిని ప్రభుత్వం గుర్తించడంతో ఉపాధ్యాయుల్లో ఆశా జ్యోతి వెలిగింది.

# కల్వర్టును పరిశీలించిన బిజెపి నాయకులు

### తక్షణమే అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలి

### కడారి కల్పన బిజెపి పట్టణ అధ్యక్షులు



**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వలిగొండ రోడ్డులో గల నాలా కల్వర్టు ను పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది.ఇట్టి నాలాకి ఇరువైపులా నాలాను ఆక్రమిస్తూ ఇటీవల బోరు వేసి నిర్మాణాలు చేస్తున్నారు.ఇట్టి స్థలంలో గతంలో అక్రమ నిర్మాణాలు చేయగా అప్పటి కలెక్టర్ ఆదేశాల ప్రకారం తొలగించడం జరిగినది.ఇప్పుడు మళ్లీ అదే స్థలంలో నిర్మాణాలు చేస్తున్నందున ఈ వానాకాలంలో అధిక వర్షపాతం నమోదైతే ఊర చెరువు లో నుండి వచ్చిన నీరు బయటకు వెళ్లకుండా బ్యాక్ వాటర్ పెరిగి చౌటుప్పల్ పట్టణ ప్రజలకు ప్రమాదం పొంచి ఉన్నది.కావున తక్షణమే ఇట్టి అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయుట గురించి స్థానిక మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మరియు చౌటుప్పల్ ఫైర్ స్టేషన్ దగ్గర కొంతమంది కాంగ్రెస్ నాయకుల అండదండలతోటి గవర్నమెంట్ స్థలం కబ్జా చేసి బోరు వెయ్యడం జరిగింది.ఈ స్థలాన్ని రక్షించవలసిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్,దూడల భిక్షం గౌడ్,రమణ గోని శంకరయ్య,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,పోలోజు శ్రీధర్ బాబు,ఉబ్బు బిక్షపతి,కట్ట కృష్ణ,కాసుల వెంకటేశం,గోశిక పురుషోత్తం, వనం ధనంజయ,కడారి ఐలయ్య ఉష్కాగుల నాగరాజు,పబ్బు వంశీ, గుండబోయిన వేణు, ఓరగంటి భానుప్రకాష్, కానుగు శేఖర్ ఇటుకల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాన్ని పంపిణీ చేసిన ఉపాధ్యాయిని చైతన్య



**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలంలోని సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలల్లోని బాలబాలికల కంటే మెరుగైన విద్యను అందించే సదుద్దేశంతో పాఠశాల తరగతులలో నిర్వహించే కార్యక్రమాలు బోధించే పార్టీ అంశాలు పిల్లలు ఇంటి వద్ద చేయవలసిన ఇంటి పనిని ప్రతిరోజు తల్లిదండ్రులకు చేరవేసి పిల్లలపట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించే విధంగా, ప్రాథమిక పాఠశాల సింగరాజు పల్లి లోని 53 మంది విద్యార్థిని విద్యార్థులకు దినచర్య పాఠ్యపుస్తకాలు (డైరీ)ని ప్రవేశపెట్టడం జరిగింది. అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య తెలిపారు. ఈ దినచర్య పుస్తకాన్ని తల్లిదండ్రులు ప్రతిరోజు పరిశీలించి విద్యార్థుల అభివృద్ధికి తల్లితండ్రులు సహకరించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు, చెప్పే పాఠ్య అంశాలను శ్రద్ధగా చదువుకొని, ఉన్నత పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ డైరీ కొనుగోలుకు అయిన ఖర్చును పాఠశాల ఉపాధ్యాయులు ఐలేని చైతన్య అందజేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, చైతన్య, సునిత, శ్రావణి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో ప్రజలు భాగస్వాములు కావాలి



### పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**

స్వచ్ఛతలో ప్రజలూ భాగస్వాములు కావాలని పీఏసీ చైర్మన్ అరెకపూడు గాంధీ అన్నారు. గురువారం మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి బెల్ చౌరస్తా వరకు, సైబర్ టవర్స్ నుండి హైటెక్స్ వరకు ఇరువైపుల ప్రధాన రహదారులలో పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన మొబైల్ శానిటేషన్ టీమ్స్ కు 3 స్వచ్ ఆటోలను గాంధీ చందానగర్ డీసీ మోహన్ రెడ్డి,ఏఎంఓహెచ్ డా.రవి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. లబ్ధిదారులకు జీవనోపాధి లభిస్తుందని అన్నారు. ప్రధాన రహదారులలో ఎప్పటికప్పుడు చెత్త చెదారం తొలగించి రోడ్ల ను పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ టీమ్ కు తెలిపారు.స్వచ్ హైదరాబాద్ స్వచ్ శేరిలింగంపల్లి గా తీర్చిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, మన పరిసర ప్రాంతాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి ఇంట్లో చెత్తను తడి చెత్త ,పొడి చెత్తగా వేరుచేసి శానిటైజేషన్ ఆటో వారికి అందివాళ్ళని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీనివాస్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,నర్సింహ గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా ఆంక్షలపై అధ్యయనం

**వాషింగ్టన్:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్నుతో 'ఆర్థిక బంకర్ బస్టర్' జారవిడుస్తామంటూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ వాషింగ్టన్‌లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమెరికా కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపనుండటంతో వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. భారత్ దౌత్య కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఆ బిల్లుకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. 'మా ఆందోళనలు, ఇంధన భద్రత ప్రయోజనాలను ఆయనకు తెలియజేసినట్లే భావిస్తున్నా. ఇక అవసరమైతే ఆ సమస్య వచ్చినప్పుడు ఎదుర్కోవాలని పేర్కొన్నారు. క్వాడ్ సమావేశంలో పాల్గొనడానికి నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వాషింగ్టన్‌కు వెళ్లిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ,తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నామని ఆయన పేర్కొన్నారు. ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం పరిస్థితిని మరింత జఠిలం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి అమెరికా చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్ను విధించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది.



## దీనబంధు కాలనీలో కుక్కలు స్వైరవిహారం

### 8 మందిని కరిచిన కుక్కలు

### శునకాలను బంధించిన సిబ్బంది

**కూకట్ పల్లి, విశాలభారతి:** కూకట్ పల్లిలోని దీనబంధు కాలనీలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కాలనీలోని



గల్లీల్లో ఇష్టారీతిన సంచరిస్తూ స్థానికులను నోట కరచి గాయపరుస్తున్నాయి. గురువారం ఓ కుక్క మతిస్థిమితం కోల్పోయినట్టు ప్రవర్తించి వరుసగా ఎనిమిది మందిని కరవడం స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు కొందరిని కుక్కలు రక్తం వచ్చేలా కరవడంతో బస్తీవాసులు భయంతో బెంబేలెత్తిపోయారు. సమాచారం తెలుసుకున్న కాలనీ సొసైటీ అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ హుటాహుటిన అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. కుక్క కాటుకు గురైన పలువురిని ఆయన పరామర్శించారు. విషయాన్ని కూకట్ పల్లి సర్కిల్ ఇంచార్జ్ వెటర్నరీ డాక్టర్ దీపాన్కర్ ను ఆయన ఫోన్ లో సంప్రదించి సమస్య తీవ్రతను డాక్టర్ కు వివరించారు. సిబ్బందిని పిలిపించి ఇష్టారీతిన సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్న శునకాలను బంధించారు. కుక్క కాటుకు గురైన వారు ఆందోళన చెందకుండా వెంటనే చికిత్స తీసుకోవాలని డాక్టర్ దీపాన్కర్ సూచించారు. అనవసరమైన భయాందోళనలను విడిచిపెట్టి సరైన చికిత్స తీసుకోవడం వల్ల ప్రమాదం ఉండదని చెప్పారు. వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడంతోపాటు వైద్యుల సూచనలను పాటించి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఎం.మహేందర్ నాయక్ కోరారు.

## వొడాఫోన్‌ను పీఎస్‌యూగా మార్చే ప్రసక్తే లేదు

**న్యూఢిల్లీ:** దేశీ మొబైల్ టెలికం రంగంలో కనీసం 4 కంపెనీలు సేవలందించేలా చూడాల్సి ఉందని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. ఒక ఆంగ్ల చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దేశీ టెలికం రంగంలోని పలు అంశాలపై మాట్లాడారు. రుణ భారంతో సవాళ్లు ఎదుర్కొంటున్న వొడాఫోన్ ఐడియా(వీఐ)లో ప్రభుత్వం మరింత ఈక్విటీ వాటాను తీసుకోదని తేల్చి చెప్పారు. వీఐను ప్రభుత్వ రంగ కంపెనీ(పీఎస్‌యూ)గా మార్చబోమని స్పష్టతనిచ్చారు. టెలికం కంపెనీలలో ప్రభుత్వ వాటా 49 శాతానికి మించడానికి అనుమతించబోమని తెలియజేశారు. ఇటీవల వీఐ ఈక్విటీ మార్పిడి అవకాశాలను అన్వేస్తున్న నేపథ్యంలో సింధియా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాగా.. ప్రతీ టెలికం కంపెనీకి బకాయిలను ఈక్విటీ మార్పు చేయాలని కోరే హక్కు ఉన్నట్లు వెల్లడించారు. అయితే అన్ని కంపెనీలకూ ఒకే నిబంధనలు వర్తించవని, ఆయా కంపెనీల పరిస్థితులకు అనుగుణంగా టెలికం శాఖ(డాట్)తోపాటు.. ఆర్థిక శాఖ సాధ్యాసాధ్యాల పరిశీలన తదుపరి నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుందని వివరించారు. భారతీ టెలికం ఈ హక్కును వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ అంశంపై డాట్ పరిశీలన, విశ్లేషణ పూర్తయితే ఒక నిర్ణయాన్ని తీసుకోగలమని తెలియజేశారు.